# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

రంగారెడ్డి | సంపుటి : 01 | సంచిక: 323 | పేజీలు: 4 | వెల: 4/- | మంగళవారం ● 04, జూన్ 2024 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## తెలంగాణలో కౌంటింగ్‌కు పక్కాగా ఏర్పాట్లు

### ఉదయం 8గంటలకు కౌంటింగ్ మొదలు

**హైదరాబాద్,జూన్3(నమస్తే ఉదయం):** :తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల కౌంటింగ్ కోసం అధికారులు విస్తృత ఏర్పాట్లు చేసారు. మంగళవారం తెలంగాణ సహా దేశవ్యాప్తంగా ఉదయం 8 గంటలకు కౌంటిగ్ స్టార్ట్ అవుతుంది. 17 నియోజకవర్గాల్లో ఓట్ల లెక్కింపును పకడ్బందీగా చేసేందుకు



రాష్ట్రవ్యాప్తంగా 34 ప్రదేశాల్లో కౌటింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. తెలంగాణలో 49 మంది అజర్వర్ల, 2440 మైక్రో అబ్జర్వర్లను ఎన్నికల సంఘం నియమించింది. వీళ్లకు సహాయం చేసేందుకు పదివేల మంది సిబ్బందిని ఈసీ నియమించింది. వీళ్లతోపాటు మరికొందర్ని అదనంగా నియమించారు. అవసరమైనప్పుడు వారి సేవలను కూడా వినియోగించుకుంటారు.



చిలుకూరి బాలాజీ ఆలయంలో ప్రదక్షిణ చేస్తున్న తెలంగాణ రాష్ట్ర గవర్నర్ రాధాకృష్ణన్



గవర్నర్ రాధాకృష్ణన్‌కు నమస్కరిస్తున్న ఆలయ పూజారి రంగరాజన్ స్వామి

## వీసాల బాలాజీని దర్శించుకున్న తెలంగాణ రాష్ట్ర గవర్నర్ సిపి రాధాకృష్ణన్

**మొయినాబాద్ జూన్ 03 (నమస్తే ఉదయం):** భక్తులకు కొంగు బంగారంగా నిలుస్తున్న , వీసా చిలుకూరు బాలాజీ నీ తెలంగాణ రాష్ట్ర గవర్నర్ సిపి రాధాకృష్ణన్ సందర్శించి బాలాజీ స్వామిని దర్శించుకున్నారు రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం చిలుకూరు గ్రామ సమీపంలో గల చిలుకూరు బాలాజీ దేవాలయాన్ని రాష్ట్ర గవర్నర్ రాధాకృష్ణన్ సోమవారం ఉదయం ఆయన విచ్చేసి చిలుకూరు బాలాజీ దేవాలయంలో ఒక ప్రదక్షణ నిర్వహించి స్వామివారిని దర్శి దర్శించుకున్నారు ఈ సందర్భంగా ఆలయ పూజారరులు అర్చకులు రంగరాజన్ స్వామి, ఘన స్వాగతం పలికారు అనంతరం గర్భగుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి మహా మంగళహారతి సమర్పించి తీర్థ ప్రసాదాలను అందజేశారు దీంతో ఆలయంలో గవర్నర్ రాకతో భక్తులు పులకించిపోయారు.



## శ్రీశైలం ఘాట్ రోడ్డు హైవేపై విరిగిపడ్డ కొండ చరియలు

### - ఇబ్బంది పడ్డ వాహనదారులు

**అచ్చంపేట ,జూన్3(నమస్తే ఉదయం):** నాగర్ కర్నూలు జిల్లా అమ్రాబాద్ మండల పరిధిలో ఆదివారం రాత్రి భారీ వర్షం కురిసింది. ఈ నేపథ్యంలో పలు గ్రామాల్లో వరద పారగా.. హైదరాబాద్ శ్రీశైలం ప్రధాన రహదారి ఘాటు రోడ్డు డ్యాం సమీపంలో పాతాళగంగ వద్ద కొండ చరియలు విరిగిపడ్డాయి. దీంతో శ్రీశైలం హైదారాబాద్ వెళ్ళే వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. స్థానికుల సమాచారంతో ఇరిగేషన్, ఆర్ అండ్ బీ సిబ్బంది శ్రమించి రాళ్ళను తొలగించారు. సుమారు గంట కు పైగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

# నేటితో ఉత్కంఠకు తెర

### తేలనున్న ఎన్‌డిఏ పక్షాల బలాబలాలు
### ఇండియా కూటిమి బలం ఎంతో వెల్లడి
### దక్షిణాదిలో పెరగనున్న బిజెపి పట్టు

**న్యూఢిల్లీ,జూన్3 (నమస్తే ఉదయం):** నేటి ఫలితాలతో ఉత్కంఠకు తెర పడనుంది. అలాగే ఎన్‌డిఏ పక్షాల బలాబలాలు తేలనున్నాయి. ఏ రాష్ట్రంలో ఎవరు బలంగా అవతరించారో కూడా తేలనుంది. ఇండియా కూటిమి బలం ఎంతో కూడా వెల్లడి కానుంది. అలాగే కాంగ్రెస్ అసలు బలం కూడా వెల్లడి కానుంది. కాంగ్రెస్ నేతలు ప్రియాంక, రాముల్ ప్రచారాలు ఏ మేరకు సీట్లు సంపాదించి పెట్టాయన్నది చూడాలి. దక్షిణాదిలో పెరగనున్న బిజెపి పట్టుసార్వత్రిక ఎన్నికల ఫలితాల ఉత్కంఠకు నేడు తెరపడనుంది. ఎగ్జిట్ పోల్ ఫలితాలు ఎలావున్నా... మంగళవారం అసలు ఫలితాలు వెల్లడికానున్నాయి. ఎగ్జిట్ పోల్ అంచనాలు ప్రజానాడిని పూర్తిస్థాయిలో పసిగట్టాయా లేదా అన్నది కూడా తేలనుంది.ఎగ్జిట్ పోల్స్ ప్రకారం అన్ని సంస్థలు కేంద్రంలో భారతీయ జనతా పార్టీ సారథ్యంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ ఎన్‌డిఏ విజయం సాధిస్తుందని తేల్చి చెప్పాయి. అబ్ కీ బార్ చార్ సౌ పార్ ఉన్నాయి. అలాగే తెలంగాణలో కూడా గతంలో ఉన్న నాలుగు సీట్లు కనీసం 8కి చేరుకుంటాయని అంచనలు వేస్తున్నారు. ఎగ్జిట్ పోల్ ప్రకారం దేశంలోని 543 లోక్‌సభ స్థానాల్లో కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండి కూటమికి 140 నుంచి 162 సీట్లు వస్తాయని దాదాపు అన్ని సర్వేలు అంచనా వేసాయి. ఎన్డీయేకు వచ్చే 346 సీట్లలో బీజేపీకి 311 సీట్లు, మిగిలిన మిత్రపక్షాలకు 35 సీట్లు వచ్చే అవకాశం ఉంది. ఈ లెక్కన 2019 కంటే బీజేపీ సీట్ల సంఖ్య పెరగనుంది. ఇదికూడా దక్షిణాది నుంచే అని తెలుస్తోంది. ముఖ్యంగా బీహార్, మహారాష్ట్రల్లో ఎన్డీయేకు ఎదురుదెబ్బ తగిలిందని స్పష్టమవుతోంది. ఎగ్జిట్ పోల్ అంచనాల ప్రకారం ఎన్డీయేలోకి తిరిగొచ్చిన చంద్రబాబు నాయుడు సారథ్యంలోని తెలుగుదేశం పార్టీ, జయంత్ చౌదరి సారథ్యంలోని రాష్ట్రీయ లోక్‌దళ్, అనుప్రియా పటేల్ సారథ్యంలోని అప్నాదళ్ (ఎస్) మినహా మిగిలిన బీజేపీ మిత్రపక్షాల పనితీరు ఈసారి బలహీనంగా ఉంది. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమిలో మిత్రపక్షం ఏదైనా ప్రయోజనం కల్గిస్తుంది అంటే.. అది ఒక్క చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని తెలుగుదేశం పార్టీయే అని సర్వే అంచనాలు చెబుతున్నాయి. ఎగ్జిట్ పోల్స్ ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీ ఖాతా తెరుచుకునేలా కనిపిస్తోంది. రాష్ట్రంలోని 25 లోక్‌సభ స్థానాల్లో తెలుగుదేశం 9, బీజేపీ 2, పనితీరు పేలవంగా ఉందని అంచనాలు చెబుతున్నాయి. తిరిగి ఎన్డీయేలోకి వచ్చిన చిరాగ్ పాశ్వాన్ పార్టీ కూడా ఈసారి బలహీనంగా ఉందని తేలింది. అలాగే ఓం ప్రకాష్ రాజ్‌భర్ తన కొడుకును గెలిపించడంలో సఫలీకృతం కావడం లేదని అంచనాలు చెబుతున్నాయి. 2019 లోక్‌సభ ఎన్నికల్లో బిహార్‌లోని మొత్తం 40 సీట్లకు గాను ఎన్డీయేకు 39 సీట్లు గెలుపొందింది. కానీ ఈసారి సీట్లు తగ్గుతున్నాయని వివిధ సర్వేలు చెబుతున్నాయి. సర్వే ప్రకారం కూటమి పొత్తుల్లో భాగంగా బీజేపీ పోటీ చేస్తున్న మొత్తం 17 స్థానాలు గెలుచుకుంటుందని, కానీ జేడీయూ పోటీ చేస్తున్న 17 సీట్లలో కేవలం 7 మాత్రమే గెలుపొందుతుందని తేలింది. అదే సమయంలో చిరాగ్ పాశ్వాన్ తన కోటాలోని 5 సీట్లలో 4 గెలుచుకుంటారని వెల్లడైంది. బీహార్‌లో ఎన్డీయే నష్టపోతుంటే మిత్రపక్షాల పనితీరు సరిగా లేకపోవడమే అందుకు కారణం. ఎగ్జిట్ పోల్స్ ప్రకారం బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ బలహీనమైన నేత అని రుజువు చేస్తున్నారు. గత ఎన్నికల్లో జేడీయూ 16 సీట్లు గెలుచుకోగా, ఈసారి కేవలం 7 సీట్లు మాత్రమే గెలుచుకుంటుందని అంటున్నారు. ఈ విధంగా జేడీయూ 9 సీట్లు, చిరాగ్ పాశ్వాన్ ఒక సీటును కోల్పోతుండగా.. కూటమిలో మరో భాగస్వామిగా ఉన్న ఉపేంద్ర కుష్వాహా కూడా తన సీటును



అన్న నినాదంతో 400 సీట్లు దాటి గెలుపొందాలని లక్ష్యంగా పెట్టుకున్న కమలదళం.. ఆ లక్ష్యాన్ని చేరుకుంటుందని ఓ రెండు సర్వే సంస్థలు అంచనా వేశాయి. 2019లో సొంతంగానే 303 సీట్లు సాధించి, కూటమిగా 352 సీట్ల సంఖ్యను చేరుకోగా.. ఈసారి సగటున కూటమి 350 సీట్లు సాధిస్తుందని ఎగ్జిట్ పోల్ ఫలితాల సారాంశం. 2019తో పోల్చితే మిత్రపక్షాల సంఖ్యను పెంచుకున్నప్పటికీ వాటిలో కొన్ని ప్రధాన పార్టీలు బలహీనంగా ఉండడం వల్ల అనుకున్న లక్ష్యం చేరుకోవడం కష్టసాధ్యంగా మారిందని అర్థమవుతోంది. ఫలితంగా 400 దాటాలన్న ఎన్డీయే కల నెరవేరేలా కనిపించడం లేదు. అయితే దక్షిణాదిలో ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు, తమిళనాడు, కర్నాటక, కేరళ నుంచి బిజెపికి ఎక్కువ సీట్లు రావచ్చని అంచనా వేస్తున్నారు. నితీష్ కుమార్, ఓంప్రకాష్ రాజ్‌భర్, ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్ వంటి మిత్రపక్షాల నేతల ఈసారి ఎన్డీయేకు బలహీనమైన భాగస్వాములుగా మారారు. అన్నింటికి మించి ఎపిలో టిడిపి బలమైన నేస్తంగా అవతరిస్తోంది. తాజా అంచనలా ప్రకారం అక్కడ ఎన్‌డిఏ కూటమి అధికారంలోకి రావడమే గాకుండా బిజెపికి ఒకటి,రెండు పార్లమెంట్ సీట్లు వచ్చేలా జనసేన 1 సీటు గెలుపొందుతాయని ఎగ్జిట్ పోల్ అంచనాలు చెబుతున్నాయి. ఈ విధంగా చూస్తే ఎన్డీయేకు మొత్తంగా 12 సీట్లు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి 13 సీట్లు వస్తాయని తెలుస్తోంది. ఎగ్జిట్ పోల్స్‌లో దేశవ్యాప్తంగా ఎన్‌డీఏలోని ఏ భాగస్వామ్య పార్టీ అయినా బీజేపీ తర్వాత అత్యుత్తమ పనితీరు కనబరిచింది అంటే అది తెలుగుదేశం పార్టీయే. ఆ తర్వాతి స్థానంలో 7 సీట్లతో జేడీ(యూ), 4 సీట్లతో ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన నిలిచాయి. 2024 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ సొంతంగా 311 సీట్లు గెలుచుకుంటూ తన పాత రికార్డును అధిగమిస్తుంటే.. మిత్రపక్షాలు ఆశించిన రీతిలో ఫలితాన్ని ఇవ్వలేకపోయాయి. ఒకవేళ బీహార్‌లో జేడీ(యూ), ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ వంటి పార్టీలు బీజేపీ మాదిరిగా పనిచేసి ఉంటే ఫలితాలు మరోలా ఉండేవి. ఎన్డీయే ఇచ్చిన నినాదం నిజమై ఉండేది. ఏదేమైనా జూన్ 4న వెల్లడికానున్న అసలైన ఫలితాలతో ఈ మిత్రపక్షాల అసలు బలమెంత అన్నది తేలనుంది.బీహార్‌లో నితీష్ కుమార్‌కు చెందిన జనతాదళ్ (యునైటెడ్), మహారాష్ట్రలో షిండే నేతృత్వంలోని శివసేన, అజిత్‌పవార్‌కు చెందిన నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ గెలుచుకోలేరని తేలింది. అలా మొత్తంగా బిహార్‌లో కూటమి స్కోరులో 11 సీట్లు తగ్గుతుండగా.. బీజేపీ స్కోరులో మాత్రం తేడా రావడం లేదు. బీహార్‌లో జేడీయూ సీట్లు తగ్గడం వల్ల నితీష్ కుమార్ ప్రస్తుత ఎన్డీయేలో బలహీనమైన భాగస్వామి అని, ఆయనపై ప్రజల్లో ఆగ్రహం ఉందని ఎగ్జిట్ పోల్ ఫలితాలు సూచిస్తున్నాయి. తరచుగా అటూ ఇటూ కూటములు మారుతున్న నితీష్ కుమార్‌పై ప్రజలు విశ్వాసాన్ని కోల్పోతున్నారని అర్థమవుతోంది. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయేకు రాజకీయంగా అతిపెద్ద దెబ్బ మహారాష్ట్రలో పడింది. మహారాష్ట్రలోని 48 లోక్‌సభ స్థానాల్లో ఎన్‌డీఏకు 22 సీట్లు, భారత కూటమికి 25 సీట్లు వచ్చే అవకాశం ఉంది. ఇది కాకుండా ఒక సీటు ఇతరుల ఖాతాలోకి వెళ్లే అవకాశం ఉంది. గత ఎన్నికలతో పోలిస్తే ఎన్డీయే దాదాపు 19 లోక్‌సభ స్థానాలను కోల్పోతున్నట్లు తెలుస్తోంది. ఉద్ధవ్ థాకరే లోటును భర్తీ చేయడంలో ఏకనాథ్ షిండే నేతృత్వంలోని శివసేన చీలిక వర్గం, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ చీలికవర్గం సఫలం కాలేకపోయాయి. ఆ కారణంగా బీజేపీ సైతం ఆశించిన ప్రయోజనం పొందలేకపోయినట్టుగా అర్థమవుతోంది.

## పాలమూరు పాలిట్రిక్స్ రేవంత్‌ను అప్రతిష్ట పాలు చేసే కుట్ర....!?

**మహబూబ్ నగర్,జూన్3(నమస్తే ఉదయం):** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత జిల్లా మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎలాగైనా ఆ స్థానాన్ని కైవసం చేసుకోవాలనుకున్నా ఫలితం తేడా కొట్టేసింది. ఆ స్థానాన్ని బీఆర్ఎస్ ఖాతాలో వేసుకుంది. పాలమూరు జిల్లాలో బీఆర్ఎస్ ఎదురీదుతున్న సమయంలో ఈ విజయం ఆ పార్టీకి బూస్టింగ్ ఇవ్వడమే కాదు కాంగ్రెస్ కు గట్టి షాక్ కూడా ఇచ్చినట్లు అయింది.

ఇప్పటికే ఎగ్జిట్ పోల్స్‌లో మహబూబ్ నగర్ లోక్ సభ స్థానం బీజేపీ కైవసం చేసుకుంటుందనే ప్రచారంతో కాంగ్రెస్ లో కొంత నైరాశ్యం కనిపిస్తోంది. కాంగ్రెస్ అభ్యర్థి వంశీచంద్ రెడ్డి గెలుపు కోసం రేవంత్ రెడ్డి పలుమార్లు మహబూబ్ నగర్ సెగ్మెంట్లో పర్యటించారు. తన సొంత జిల్లాలో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తే తన గౌరవం మరింత పెరుగుతుందని ఓటర్లను ఆకర్షించే ప్రయత్నం చేశారు. కానీ, వంశీ ఓటమి అంచులో ఉన్నారనే ప్రచారం తాజాగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో పరాభవం కాంగ్రెస్ నే కాదు.. రేవంత్ ను కూడా కొంత అప్రతిష్టపాలు చేసేదే.

మహబూబ్ నగర్ జిల్లాలో కాంగ్రెస్ గెలుపును



ప్రతిష్టాత్మకంగా తీసుకొని రేవంత్ పని చేసినా ఎందుకి పరాభవం అనే చర్చ జరుగుతోంది. రేవంత్ ను అప్రతిష్టపాలు చేసేందుకు తెర వెనక ఏమైనా శక్తులు పని చేశాయా..? ఎమ్మెల్సి ఎన్నికల్లో బీఆర్ఎస్ కు బీజేపీ మద్దతుగా నిలవడం ఫలితంగా, ఎంపీ ఎన్నికల్లో బీజేపీకి బీఆర్ఎస్ మద్దతు ఇచ్చిందా..? అనే అనుమానాలు తాజాగా వ్యక్తం అవుతున్నాయి. మొత్తానికి ఈ వరుస పరిణామాలు మాత్రం కాంగ్రెస్ లో కొత్త చర్చకు తెరలేపాయి.

## ఓటింగ్‌లో భారత్ ప్రపంచ రికార్డు..

# 64 కోట్ల ఓట్లు!

### లోక్‌సభ పోలింగ్‌లో పాల్గొన్న 64.2 కోట్ల మంది భారతీయులు
### 68 వేల పర్యవేక్షక బృందాలు, కోటిన్నర మంది పోలింగ్ సిబ్బంది
### ఓట్ల లెక్కింపునకు ముందే ఆరోపణలకు ఆధారాలు చూపాలి
### మీడియాతో ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్‌కుమార్



**న్యూఢిల్లీ, జూన్ 3,(నమస్తే ఉదయం):** లోక్‌సభ ఎన్నికలలో రికార్డు స్థాయిలో భారతీయులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. దాదాపు 64.2 కోట్ల మంది ఓటింగ్‌లో పాల్గొనడం ప్రపంచ రికార్డు అని ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) రాజీవ్‌కుమార్ వెల్లడించారు. వీరిలో 31.2 కోట్ల మంది మహిళలు ఉన్నారని తెలిపారు. ఢిల్లీలోని ఎన్నికల కమిషన్ కార్యాలయంలో ఆయన సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. ప్రపంచంలోనే అత్యంత భారీ ప్రజాస్వామిక ప్రక్రియగా పేర్కొన్న ఈ ఎన్నికలలో 68 వేల పర్యవేక్షక బృందాలు, ఒకటిన్నర కోట్ల మంది పోలింగ్, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారని తెలిపారు.

ప్రచార సమయంలో కొందరు బడా నేతలు యథేచ్ఛగా కోడ్ ఉల్లంఘించినప్పుడు, పోలింగ్ సందర్భంగా పలు చోట్ల ఫిర్యాదులు వచ్చినప్పుడు ఎన్నికల అధికారులు స్పందించకపోవడంపై సోషల్ మీడియాలో 'లాపతా జెంటిల్మెన్ (అదృశ్యమైన పెద్దమనుషులు)' పేరిట మీమ్స్ చక్కర్లు కొట్టాయి. దీనిపై రాజీవ్‌కుమార్ స్పందిస్తూ తాము ఎక్కడికీ పోలేదని, నిత్యం అందుబాటులోనే ఉన్నామని చెప్పారు. ఈసారి లోక్‌సభ ఎన్నికల్లో ఎన్నడూలేని విధంగా నాలుగు లక్షల వాహనాలు, 135 ప్రత్యేక రైళ్ళు, మిగతా.. 2లో



పోలీస్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ హర్షవర్ధన్

## కౌంటింగ్ ఇన్సిడెంట్ ఫ్రీగా జరగాలి

### - జిల్లా ఎస్పీ హర్షవర్ధన్

**మహబూబ్ నగర్,జూన్3(నమస్తే ఉదయం):** ఎన్నికల కౌంటింగ్ నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావ్వివకుండా ప్రశాంత వాతావరణంలో 'ఇన్సిడెంట్ ఫ్రీ' గా జరిగేటట్లు అధికారులు,సిబ్బంది కృషి చేయాలని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ సూచించారు.మంగళవారం పార్లమెంటు ఎన్నికల కౌంటింగ్ జరిగే నిమిత్తం ఆయన బందోబస్తు కు వచ్చిన పోలీస్ అధికారులు,సిబ్బందికి స్థానిక రాజ బహదూర్ రెడ్డి కన్వెన్షన్ హాల్లో ఎస్పీ బ్రీఫింగ్ నిర్వహించారు.ఎన్నికల కౌంటింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు ఉంటుందని,కౌంటింగ్ కొరకు 485 మంది సిబ్బందిని నియమించనున్నారని,ప్రతి అంశాన్నీ పోలీస్ అధికారులు క్షుణ్ణంగా పరిశీలిస్తూ, అప్ర మత్తంగా ఉండాలని,నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశిస్తూ, కౌంటింగ్ ప్రశాంతంగా నిర్వహించేందుకు నాయకులు,ప్రజలు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు రాములు, సురేష్ కుమార్, డిఎస్పీలు వెంకటేశ్వర్లు, రమణారెడ్డి, నారాయణపేట డిఎస్పీలు లింగయ్య,నర్సింహులు తదితర సిబ్బంది పాల్గొన్నారు.






నాగర్ కర్నూల్ వ్యవసాయ మార్కెట్ గోదాంలో ఏర్పాటు చేసిన ఎన్నికల కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న పార్లమెంట్ ఎన్నికల అధికారి బిఎస్ సంతోష్

## ఓట్ల లెక్కింపునకు అన్ని ఏర్పాట్లు పూర్తి

### - జిల్లా ఎన్నికల అధికారి బి. యం. సంతోష్

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 3(నమస్తే ఉదయం):** నగర్ కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గంలోని 2 అసెంబ్లీ సెగ్మెంట్లు గద్వాల, అలంపూర్ పరిధిలో పోలైన ఓట్ల లెక్కింపు కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా ఎన్నికల అధికారి బి. యం. సంతోష్ తెలిపారు. నాగర్ కర్నూల్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ గోదాములో ఓట్ల లెక్కింపు నిర్వహిస్తున్నామన్నారు. మంగళవారం ఉదయం 8:00 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభించేందుకు వీలుగా కౌంటింగ్ సిబ్బందికి అన్నివిధాలుగా సన్నద్ధం చేశామన్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియపై ఇప్పటికే పలు విడతలుగా శిక్షణ తరగతులు నిర్వహించి అవగాహన కల్పించామని అన్నారు. ఎలాంటి పొరపాట్లు, గందరగోళానికి తావులేకుండా పకడ్బందీ చర్యలు తీసుకున్నామని జిల్లా ఎన్నికల అధికారి వివరించారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు కోసం కూడా ప్రత్యేకంగా కౌంటర్ ఏర్పాటు చేశామని తెలిపారు. పోలైన ఓట్ల లెక్కింపు కోసం గద్వాల సెగ్మెంట్ కు 16, అలంపూర్ అసెంబ్లీ సెగ్మెంట్ కు 14 చొప్పున టేబుళ్లు ఏర్పాటు చేశామన్నారు. 18 రౌండ్లలో ఓట్ల లెక్కింపు పూర్తవుతుందని, మధ్యాహ్నం 3.00 గంటలకు కౌంటింగ్ ప్రక్రియ పూర్తయ్యే అవకాశం ఉందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. ఎలాంటి గందరగోళానికి తావులేకుండా పక్కాగా ఎన్నికల ప్రక్రియ పూర్తి చేస్తామని తెలిపారు.

జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్, ఆర్డీవో రాంచందర్, గద్వాల్, అలంపూర్ తాసిల్దార్లు ఎన్నికల విభాగం తహసీల్దార్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.




## శివుని విగ్రహ నిర్మాణానికి ఎనబై ఒక్క వేయి రూపాయల విరాళం అందచేత

**కొత్త కోట, జూన్ 3(నమస్తే ఉదయం):** వనపర్తి జిల్లా కొత్తకోట మండలం కానాయపల్లి స్టేజి దగ్గర గల సుప్రసిద్ధమైన శైవక్షేత్రం శ్రీకోటిలింగేశ్వరదత్తదేవస్థానము దగ్గర నిర్మించే ధ్యానమందిరంలో ఏర్పాటు చేసే అలంకార శివుని విగ్రహం నిర్మాణం కోసం వనపర్తికి చెందిన సి.యస్.ఆర్ ఫిల్లింగ్ స్టేషన్ అధినేత దాడి చంద్రశేఖర్ రెడ్డి ధర్మపత్ని వనజ లు ఎనబై ఒక్క వేయి రూపాయల విరాళం అందచేశారు. ఈ సందర్భంగా దంపతులను ఆలయకమిటి , ఆలయ అర్చకులు శాలువా తో సన్మానించారు.



భారీ వర్షానికి ఒరిగిన చెట్లు

## కేటిదొడ్డి మండలంలో భారీ వర్షం..

**కేటిదొడ్డి,జూన్3(నమస్తే ఉదయం):** మండల పరిధిలో సోమవారం కురిషిన బారీ వర్షాలకు వాగులు వంకలు పొంగిపొర్లాయి. ఆయా గ్రామాలలో పొలాలో వర్షపు నీరు వచ్చి చేరడంతో రైతులు వ్యవసాయ పనులు నిమగ్నమయ్యారు. ఈ వర్షాలు ఇలాగే కొనసాగితే చెరువులు నిండి, బోరు బావులు ఊటెక్కుతాయని రైతులు ఆశాభావం వ్యక్తం చేశారు. మండలంలోని వెంకటాపురం, పాగుంట, కొండాపూర్, నందిన్నె, కుచినెర్ల తదితర గ్రామాలలో బారీ వర్షపాతం నమోదైంది.

## కరాటే బ్లాక్, కలర్ బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్‌లో ప్రతిభ చూపిన విద్యార్థి విద్యార్థులు

### విద్యార్థులు అభినందించిన కరాటే పేరెంట్స్

**కొత్తకోట, జూన్ 3(నమస్తే ఉదయం):** కొత్తకోట పట్టణంలోని బాలికల ఉన్నంత పాఠశాల ఆధ్వర్యంలో గాడ్స్ ఆన్ వారియర్స్ చోటు ఖాన్ కరాటే డు ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన బ్లాక్ బెల్ట్ , కలర్ బెల్టు గ్రేడింగ్ టెస్ట్ జరిగింది ఈ బెల్ట్ గ్రేడింగ్ టెస్టులో బ్లాక్ బెల్టు 10 , మరియు కలర్ బెల్ట్ 20 విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు విద్యార్థులు చక్కటి ప్రతిభ కనబరిచి బెల్ట్ సర్టిఫికెట్లు సాధించారు అని క్లబ్ ఫౌండర్ అబ్దుల్ నబీ తెలిపారు వీరిలో ఎల్లో బెల్ట్ సాధించిన సుశాంత్ అదిత్ రెడ్డి జశ్వంత్ విజ్ఞశ్రీ జశ్వంత్ పరమేష్ గౌడ్ సాయి కౌశిక్ తులసి ఆరెంజ్ బెల్ట్ సాధించిన శ్రీనిజ శ్రీ గౌతమ్ పవన్ మధు గౌడ్ బ్లూబెల్ సాధించిన ఆదిత్య శ్రీ వల్లభ మెరున్ బెల్ట్ సాధించిన లక్ష్మీకాంత్ రెడ్డి సాయి చరణ్ రోహిత్ మేఘన,, బ్రౌన్ బెల్ట్ సాధించిన అనిరుద్ గౌడ్ మరియు బ్లాక్ బెల్ట్ సాధించిన. కె ఏకాంబరి , యోగేశ్వరి అన్విత సురేందర్ అరవింద్ వెంకటేశ్వర్ రెడ్డి ఎం గౌతమ్ కే హర్షవర్ధన్ హఫీజ్ శివకుమార్ యాదవ్‌లు సాధించారు ఈ విద్యార్థులందరినీ కరాటే పేరెంట్స్ కమిటీ సభ్యులు పాల్గొని విద్యార్థులకు బెల్టు సర్టిఫికెట్ల అందిస్తూ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ అభినందించడం జరిగింది ఈ మెగా కార్యక్రమంలో క్లబ్బు డిప్యూటీ ఫౌండర్స్ జి.హరీష్ యాదవ్ జాఫర్ సాదిక్ బాబా అజ్మీర్ లాస్య కార్తికేయ యాదవ్ ఎస్కే గౌస్ పాషా పాల్గొన్నారు.



## ఓటింగ్‌లో భారత్ ప్రపంచ రికార్డు.. 64 కోట్ల ఓట్లు!

(మొదటి పేజీ తరువాయి)

1,692 వైమానిక సర్వీసులను వినియోగించామని వెల్లడించారు. ఈసారి కేవలం 39 ప్రదేశాల్లో మాత్రమే రీపోలింగ్ నిర్వహించామని తెలిపారు. ఈసారి రూ.10వేల కోట్ల విలువైన మద్యం, నగదు, ఉచిత బహుమతులు, డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నామని వివరించారు.

### వదంతులు వద్దు.. ఆధారాలు చూపండి

ఎన్నికల ప్రక్రియను ఏకపక్షం చేసేందుకు కొందరు నేతలు రిటర్నింగ్ అధికారులు, జిల్లా మేజిస్ట్రేట్‌లను ఒత్తిడికి గురిచేశారంటూ వచ్చిన ఆరోపణలను సీఈసీ రాజీవ్‌కుమార్ తోసిపుచ్చారు. చేతనైతే తమ ఆరోపణలను బలపరిచే ఆధారాలను అందించాలని ఆయన సవాల్ చేశారు. ఓట్ల లెక్కింపు ప్రారంభం కాకముందే.. ఎన్నికల ప్రక్రియను



ప్రభావితం చేసిన వారి పేర్లను ప్రతిపక్ష నేతలు వెల్లడించాలని కోరారు. వదంతులను వ్యాపింపజేసి అందరిపై అనుమానం వచ్చేట్టు చేయడం సరైంది కాదని పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియను విదేశీ శక్తులు ప్రభావితం చేయకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని కానీ, దేశంలోపలి నుంచే ఈ ఆరోపణలు వస్తున్నాయని మండిపడ్డారు. కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా పలువురు జిల్లా మేజిస్ట్రేట్‌లకు, కలెక్టర్లకు ఫోన్లుచేసి బెదిరించారంటూ కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ చేసిన ఆరోపణలపై సీఈసీ స్పందించారు. అలా బెదిరింపులతో ప్రభావితమైన జిల్లా మేజిస్ట్రేట్ ఎవరో పేరు చెప్పాలని నిలదీశారు. దేశంలో గత 70 ఏండ్లుగా ఇటువంటి ఆరోపణలు వస్తూనే ఉన్నాయని అన్నారు.

ఈ ఆరోపణలకు ఒక్క సాక్షి కూడా లేరని వ్యాఖ్యానించారు.

### ముందుగా పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు

అన్ని ఓట్ల లెక్కింపు కేంద్రాలలో ముందుగా పోస్టల్ బ్యాలట్లను లెక్కిస్తారని, ఇందులో ఎటువంటి అనుమానం లేదని సీఈసీ స్పష్టం చేశారు. పోస్టల్ బ్యాలట్ల లెక్కింపు ప్రారంభమైన అరగంటకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలలోని ఓట్లను లెక్కించడం ప్రారంభిస్తామని తెలిపారు. మెజారిటీ పోలింగ్ కేంద్రాల్లో పోస్టల్ బ్యాలట్లు అతి తక్కువగా ఉన్నాయని, అందువల్ల వాటి లెక్కింపు త్వరగా పూర్తవుతుందని చెప్పారు. చివరగా వీవీప్యాట్‌లలో నమోదైన ఫలితాలను ఈవీఎంలలో నమోదైన ఫలితాలతో పోల్చి చూస్తామని వివరించారు. కౌంటింగ్ ప్రక్రియ మూడు దశలుగా ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో మిగతా ఇద్దరు ఎన్నికల కమిషనర్లు పాల్గొన్నారు.



## బస్తి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తా..

### పాపిరెడ్డి నగర్ బస్తి అధ్యక్షుడు ఊట్ల చంద్ర రెడ్డి

**కూకట్‌పల్లి, జూన్ 3 (నమస్తే ఉదయం):** బస్తీలోని ప్రతి సమస్యను ఎప్పటికప్పుడు తెలుసుకొని సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసి పరిష్కరింప చేస్తానని కూకట్పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ బస్తి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి అన్నారు.

బస్తీలోని రోడ్ నెంబర్ 18 తదితర ప్రాంతాల్లో విద్యుత్ కేబుల్ పాడై తలెత్తుతున్న విద్యుత్ సమస్యలను ఏఈ శరత్ బాబు దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా సోమవారం ఏఈ ఇతర సిబ్బందితో కలిసి ఆయా ప్రాంతాల్లో పర్యటించి విద్యుత్ సమస్యల గల కారణాలను తెలుసుకొని నూతన కేబుల్‌లను ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరింపజేశారు. ఈ సందర్భంగా చంద్ర రెడ్డి పనులను పర్యవేక్షించి తక్షణమే స్పందించిన ఏ ఈ కి బస్తి వాసుల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

కార్యక్రమంలో బస్తీ ప్రధాన కార్యదర్శి భగవంత రెడ్డి స్థానిక నేతలు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.



మృతుల కుటుంబాలను పరామర్శించిన కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి





గోడ కూలిన ఘటనలో మృతి చెందిన చిన్నారులు

# బాబుల్ రెడ్డి నగర్‌లో గోడ కూలి

# ఇద్దరు చిన్నారుల మృతి..

## బాబుల్ రెడ్డినగర్ బస్తీలో విషాదఛాయలు..

### ఘటనా స్థలాన్ని పరామర్శించిన తోకల శ్రీనివాస్ రెడ్డి,సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కె.రవికుమార్

రాజేంద్రనగర్,జూన్03(నమస్తే ఉదయం): ఇప్పుడే పనికి వెళ్లాం..పని చేస్తుండగా మీ ఇంటి వద్ద గోడ కూలింది..మీ పిల్లలు గాయాలకు గురయ్యారు.. అంటూ గంటలోపే సమాచారం వచ్చింది..ఇంటికి వెళ్లి చూసేలోపు ఇద్దరు అభం శుభం తెలియని చిన్నారులు విగతజీవులై కనిపించారు..లేబిడ్డ. అమ్మను వచ్చాను లేచి చూడరా...పనికి వెళ్లి తిరిగి వచ్చేలోపే మీకు నూరేళ్లు నిండిపోయాయా.. ఊరు కాని ఊరు వచ్చింది మిమ్మల్ని ఇలా చూడటం కోసమా అంటూ తల్లిదండ్రులు పెట్టిన కంటతడితో మైలార్ దేవులపల్లి డివిజన్ బాబుల్ రెడ్డినగర్ లో విషాదఛాయలు అల్లుకున్నాయి.ఆ తల్లిదండ్రులు పెట్టిన రోధనను చూసి చుట్టుపక్కల వారు సైతం కంటతడి పెట్టారు..ఈ హృదయవిదారక సంఘటన రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని మైలార్ దేవులపల్లి బాబుల్ రెడ్డినగర్ లో చోటుచేసుకుంది. ఇన్స్పెక్టర్ మధు,స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..బీహార్ రాష్ట్రానికి చెందిన మహ్మద్ నజీమ్, మహ్మద్ అక్బర్,వజీమ్లు బంధువులు. బతుకుదెరువు కోసం బాబుల్ రెడ్డినగర్ కు గత ఐదేళ్ల క్రితం వలస వచ్చి అక్కడేనివాసం ఉంటూ ఓ ప్లాస్టిక్ కంపెనీలో పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో ఆ ఇంట్లో పురాతన గోడ ఇటీవల కురుస్తున్న వర్షాలకు బాగా తడిసిపోయింది.ఈ నేపథ్యంలో సోమవారం ఆ చిన్నారులు గోడ పక్కన ఆడుకుంటుండగా ఒక్క సారిగా గోడ కూలిపోయింది. ఈ ప్రమాదంలో మహ్మద్ నజీమ్ కుమారుడు నూర్ జహ కాతూన్ (8),మహ్మద్ అక్బర్ కుమార్తె ఆఫ్రీన్ ఫర్వీన్(5)లు అక్కడికక్కడే ప్రాణాలు వదిలారు. మరో ముగ్గురు చిన్నారులు తీవ్ర గాయాలకు గురయ్యారు.గాయాలపాలైన వారిలో మహ్మద్ నజీమ్ కుమారుడు మొహ్మద్ అలీ(9),వజీమ్ కుమార్తె నబియా(6),మహ్మద్ అఫ్జల్ కుమార్తె ఆఫ్రీది(3)లు ఉన్నారు.మహ్మద్ నజీమ్ కుమారుడు నూర్ జన

## మరో ముగ్గురికి గాయాలు..

కాథూన్ మృతి చెందగా,మరో కుమారుడు మహమ్మద్ అలీకి తీవ్ర గాయాలు అయ్యాయి.దీంతో మహ్మద్ నజీమ్ కుటుంబ సభ్యులను ఓదర్చడం ఎవరితరం కావడం లేదు.విషయాన్ని గుర్తించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు.విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని గాయపడిన చిన్నారులను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.మృతి చెందిన చిన్నారులను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

### ప్రమాద స్థలాన్ని సందర్శించిన కార్పొరేటర్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

విషయం తెలుసుకున్న డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి హుటా హుటిన వెళ్లి బాధిక కుటుంబాలను పరామర్శించారు.బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి బాధిత కుటుంబాలకు నష్ట పరిహారం చెల్లించాలన్నారు.రాబోయే వర్షాకాలం నేపథ్యంలో రాజేంద్రనగర్ సర్కిల్ అధికారులు కట్టుదిట్ట మైన చర్యలు చేపట్టాలన్నారు.ఇలాంటి ఘటనలు పున రావృతం కాకుండా పురాతన ఇళ్లను గుర్తించి తక్షణమే ప్రమాద నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రమాదంలో చిన్నారుల ప్రాణాలు పోవడం కలిచి వేసిందని ఆవేదన చెందారు.

### పురాతన ఇళ్లను గుర్తించి కూల్చి వేస్తాం..

రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కె.రవికుమార్ సంఘటన స్థలాన్ని మున్సిపల్ సిబ్బందితో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ.. పురాతన ఇళ్లను గుర్తించి చర్యలు తీసుకుంటామన్నారు.సర్కిల్ పరిదిలో ఇంకా పురాతన ఇళ్లు ఉంటే వాటిని తన -దృష్టికి తీసుకురావాలని, వివరాలు వెల్లడించిన వారి గురించి గోప్యంగా ఉంచుతామన్నారు.అలాగే పురాతన ఇళ్లపై చర్యలు తీసుకుంటామన్నారు.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

### బాధిత కుటుంబాలను ప్రభుత్వం రూ.10 లక్షలు చెల్లించాలి...

బాధిత కుటుంబాలను ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బాధిత కుటుంబాలను ప్రభుత్వం రూ.10 లక్షలు చెల్లించి ఆదుకోవాలన్నారు. కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ప్రమాదాలు జరగకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

### బాబుల్ రెడ్డినగర్లో విషాదఛాయాలు..

రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలార్ దేవులపల్లి డివిజన్ బాబుల్ రెడ్డినగర్‌లో జరిగిన సంఘటనతో చిన్నారుల తల్లిదండ్రులు విఘత జీవులుగా మారిన చిన్నారులను చూసి రోధిస్తున్నారు.వారి బాధని చూసి స్థానికులు సైతం కంటతడి పెట్టుకున్నారు.లేచి రావా లంటూ తల్లి దండ్రులు పడిన బాధ అందరినీ కలిచి వేసింది.అప్పటి వరకు కళ్ల ముందే ఆడుకుంటూ ఉన్న చిన్నారులు ఒక్క సారిగా విగత జీవులు కావడంతో చిన్నారుల తల్లిదండ్రులు తట్టుకోలేకపోయారు.నజీమ్ కుమారుల్లో ఒకరు మృతి చెందడం,మరొకరు గాయాలపాలు కావడంతో వారిని ఓదర్చడం ఎవరి తరం కావడం లేదు.దీంతో బాబుల్ రెడ్డినగర్ బస్తీలో విషాదఛాయలు నెలకొన్నాయి.



దశాబ్ది ఉత్సవాలలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

## తెలంగాణ ఉద్యమ నేత, మాజీ సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్ర ప్రగతి

### - జిల్లా పార్టీ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి

### శంషాబాద్‌లో ఘనంగా తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు

రాజేంద్రనగర్,జూన్ 3(నమస్తే ఉదయం): మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కొట్లాడి సాధించి అభివృద్ధి పదంలో తెలంగాణ రాష్ట్ర ముందుకు తీసుకెళ్లిన దానిని నేడున్న ప్రభుత్వం భ్రష్టు పట్టిస్తుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తెలిపారు.సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని హుడా కాలనీలో రంగారెడ్డి జిల్లా భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు నిర్వహించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి,ఎమ్మెల్యే కాలే యాదయ్య,మాజీ ఎమ్మెల్యేలు అంజయ్య యాదవ్,జైపాల్ యాదవ్ లతో కలిసి జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండాను,పార్టీ జెండాను ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే టీ.ప్రకాష్ గౌడ్ విచ్చేసి జాతీయ జెండా,పార్టీ జెండాను ఆవిష్కరించి,మిఠాయిలు పంచుకున్నారు. అనంతరం కార్యా లయంలో పార్టీ నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గాల ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు,శంషాబాద్ మండలం ఎంపీపీ జయమ్మ శ్రీనివాస్,శంషాబాద్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ సుష్మ మహేందర్ రెడ్డి,వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్,వైస్ ఎంపీపీ నీల మోహన్ నాయక్,నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్,శంషాబాద్ జడ్పిటిసి నీరటి తన్వీరాజ్ ముదిరాజ్, రాజేంద్రనగర్ కార్పొరేటర్ అర్చన జయప్రకాష్,శంషాబాద్ మండల పార్టీ అధ్యక్షులు చంద్రారెడ్డి,బూర్గుంట సతీష్,కొన్నమొల శ్రీనివాస్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో జాతీయ జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్




## కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల సంక్షేమానికి కృషి చేయాలి

### - సిఐటియు రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎం చంద్రమోహన్

రాజేంద్రనగర్, జూన్ 3(నమస్తే ఉదయం) కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల సంక్షేమానికి కృషి చేయాలని సిఐటియు రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎం చంద్రమోహన్ అన్నారు. సోమవారం సిఐటియు కాటేదాన్ క్లస్టర్ కమిటీ సమావేశం స్థానిక సిఐటియు జిల్లా కార్యాలయం లో జరిగింది. ఈ కార్యక్రమం సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జాజాల రుద్ర కుమార్ కాటేదాక్లస్టర్ కన్వీనర్ అధ్యక్షతన నిర్వహించారు ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి చంద్రమోహన్ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల సంక్షేమానికి కృషి చేయాలని పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కార్మికులు అనేక ఇబ్బందులు పడ్డారని వారి సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉందన్నారు పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా టిఆర్ఎస్ ప్రభుత్వం కార్మికులను మోసం చేసిందని అన్నారు టిఆర్ఎస్ పంతాలో వెళితే ఆ పార్టీకి పట్టిన గతే కాంగ్రెస్ పార్టీకి కూడా పడుతుందని అన్నారు గత పది సంవత్సరాలలో కార్మిక చట్టాలను సవరించలేదు యాజమాన్యాలు కార్మికుల శ్రమను దోచుకుంటుంటే ప్రభుత్వం కార్మిక శాఖ అధికారులు కనీసం స్పందించలేదు అనేక కంపెనీలలో కార్మికులు ప్రమాదాలకు గురై చనిపోయిన గాయాల పాలైన కార్మిక శాఖ అధికారులు పట్టించుకోలేరు అదేవిధంగా కార్మిక చట్టాల ప్రకారం కనీస వేతనాలు అమలు చేయని కంపెనీలపై ప్రభుత్వం చర్యలు తీసుకోలేదు కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల సమస్యలపై దృష్టి సారించాలని ప్రభుత్వ కార్మిక చట్టాల ప్రకారం నడువని కంపెనీలపై చర్యలు తీసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు కాటేదాన్ క్లస్టర్ కోశాధికారి భాస్కర్. సచిన్. ప్రవీణ్ .దత్తు .శశికాంత్ . బాల్రాజ్ .గోపాల్. సయ్యద్ అలీ. నర్సింగ్ రావు. ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.



## "ధూం ధాం" ఫస్ట్ సింగిల్

చేతన్ కృష్ణ, హెబ్బా పటేల్ హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా "ధూం ధాం". సాయి కుమార్, వెన్నెల కిషోర్, పృథ్వీరాజ్, గోపరాజు రమణ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఫ్రైడే ఫ్రేమ్ వర్క్స్ బ్యానర్ పై ఎంఎస్ రామ్ కుమార్ నిర్మిస్తున్నారు. "ధూం ధాం" సినిమాను లవ్, ఫ్యామిలీ ఎంటర్ టైనర్ గా దర్శకుడు సాయి కిషోర్ మచ్చా రూపొందిస్తున్నారు. గోపీ మోహన్ స్టోరీ స్క్రీన్ ప్లే అందిస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమా త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది."ధూం ధాం" సినిమా నుంచి ఫస్ట్ లిరికల్ సాంగ్ మల్లెపూల టాక్సీ ప్రోమో రిలీజ్ చేశారు. ఈ సాంగ్ ఫుల్ లిరికల్ వీడియోను ఈ నెల 5వ తేదీన ఉదయం 9.18 నిమిషాలకు విడుదల చేయబోతున్నారు. మల్లెపూల టాక్సీ పాటకు సరస్వతీ పుత్ర రామజోగయ్య శాస్త్రి లిరిక్స్ అందించగా..గోపీ సుందర్ క్యాచీ బీట్ తో కంపోజ్ చేశారు. గాయని మంగ్లీ ఈ పాటను ఎనర్జిటిక్ గా పాడటమే కాదు లిరికల్ వీడియోలో స్టెప్స్ వేసి ఆకట్టుకుంది.

## థ్రిల్లర్స్ ఇష్టపడేవారు "సత్యభామ"ని ఎంజాయ్ చేస్తారు -శ్రీచరణ్‌పాకాల

'క్వీన్ ఆఫ్ మాసెస్' కాజల్ అగర్వాల్ లీడ్ రోల్ లో నటిస్తున్న సినిమా "సత్యభామ". నవీన్ చంద్ర అమరేందర్ అనే కీలక పాత్రను పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని అవురమ్ ఆర్ట్స్ పతాకంపై బాబీ తిక్క, శ్రీనివాసరావు తక్కలపల్లి నిర్మిస్తున్నారు. "మేజర్" చిత్ర దర్శకుడు శశికిరణ్ తిక్క సమర్పకులుగా వ్యవహరిస్తూ స్క్రీన్ ప్లే అందించారు. క్రైమ్ థ్రిల్లర్ కథతో దర్శకుడు సుమన్ చిక్కాల రూపొందించారు. ఈ నెల 7న "సత్యభామ" సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తోంది.

ఈ రోజు జరిగిన ఇంటర్వ్యూలో సినిమాకు మ్యూజిక్ అందించిన ఎక్స్‌పీరియన్స్ తెలిపారు సంగీత దర్శకుడు శ్రీచరణ్ పాకాల. కాజల్ అగర్వాల్ లీడ్ రోల్ చేస్తుండటం "సత్యభామ" మూవీ మీద నాకు ఎగ్జైట్ మెంట్ పెంచింది. అలాగే శశికిరణ్ తో నేను చేస్తున్న మూడో చిత్రమిది. డైరెక్టర్ సుమన్ కూడా బాగా



పరిచయం. స్నేహితులతో కలిసి చేస్తున్న సినిమా కాబట్టి ఎగ్జైట్ గానే పనిచేస్తాం. మిగతా వారితో వర్క్ చేసినప్పుడు ఈ ఇంట్రెస్ట్ ఉండదని కాదు. పదేళ్లుగా కలిసున్న ఫ్రెండ్స్ అంటే ఆ ఫీల్ వేరే ఉంటుంది కదా. కాజల్ కు పర్ఫెక్ట్ కమ్ బ్యాక్ మూవీ ఇదని అనుకోవచ్చు. ఈ సినిమాలో యాక్షన్ సీక్వెన్సులు చూస్తున్నప్పుడు చాలా ఎంజాయ్ చేశాను. థ్రిల్లర్ మూవీస్ ఇష్టపడే వారికి "సత్యభామ" బాగా నచ్చుతుంది. ఇందులోని ట్విస్ట్ లు టర్న్ లు సూపర్బ్ గా ఉంటాయి. ఒక పోలీస్ ఆఫీసర్ ఎమోషనల్ జర్నీ ఇది. "సత్యభామ"లోని యాక్షన్ సీక్వెన్సులు ఎప్పటికీ గుర్తుండిపోతాయి. కాజల్ యాక్షన్ ఎపిసోడ్స్ అన్నీ తనే సొంతంగా చేసేంది. బిడ్డ పుట్టిన తర్వాత తను ఇంత భారీ యాక్షన్ సీక్వెన్సులు చేయడం అంత ఈజీ కాదు. ఆ యాక్షన్ సీక్వెన్సులు చూసి నేను ఇన్స్ పైర్ అయ్యి మ్యూజిక్ చేశాను.

## రంగంలోకి టైగర్ దిగేది మెక్సికోలో..



యంగ్ టైగర్ ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో భారీ అంచనాల మధ్య ఓ సినిమా రాబోతున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాకి -డ్రాగన్ - అనే టైటిల్‌ని కూడా పరిశీలిస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. మైత్రీ మూవీ మేకర్స్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తుంది. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నట్లు తెలుస్తోంది. వాస్తవానికి నీల్ -సలార్ -2 పనుల్లో ఉండాలి. కానీ అనూహ్యంగా ఆప్రాజెక్ట్‌ని హోల్డ్‌లో పెట్టి యంగ్ టైగర్ చిత్రాన్ని తెరపైకి తెస్తున్నట్లు కనిపిస్తుంది. ఆగస్టులో సినిమా ప్రారం భోత్సవంతో పాటు రెగ్యులర్ షూటింగ్ కూడా మొదలవుతుందని తాజాగా అందుతోన్న సమాచారం. ఈ నేపథ్యంలో మరో ఇంట్రెస్టింగ్ అప్ డేట్ అందింది. ఈ సినిమా తొలి షెడ్యూల్ మెక్సికో లో ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారుట. నీల్ రాసుకన్న కథకి అక్కడ బ్యాక్ డ్రాప్ అయితే బాగుంటుందని తొలి షెడ్యూల్ అక్కడ ప్లాన్ చేసుకుంటున్నట్లు లీకులందుతున్నాయి. ఇందులో పూర్తిగా యాక్షన్ సన్నివేశాలే చిత్రీకరించనున్నారని సమాచారం. అలాగే మేజర్ పార్టు షూటింగ్ అంతా కూడా విదేశాల్లోనే ఉంటుందంటున్నారు. ఆదాపు 15 దేశాల్లో ఈ సినిమా షూటింగ్ ఉంటుందని చిత్ర వర్గాల నుంచి వినిపిస్తోన్న సమాచారం.



### వరుణ్‌కోరుకొండ
## వాట్ ది ఫిష్

వాట్ ది ఫిష్' మేకర్స్ సినిమాలోని ప్రముఖ నటీనటులని అనౌన్స్ చేశారు. ప్రస్తుతం ప్రొడక్షన్ లో ఉన్న ఈ మూవీ కోసం యాక్టర్స్ అదితి, జాన్సన్, హరినాథ్ పొలిచెర్లా, సుస్మితా ఛటర్జీ, సత్యలకు వెల్కమ్ చెప్పారు. వరుణ్ కోరుకొండ డైరెక్షన్ లో, 6ix సినిమాస్ బ్యానర్‌పై విశాల్ బెజవాడ, సూర్య బెజవాడ నిర్మిస్తున్న 'వాట్ ది ఫిష్' ఒక యూనిక్ యాక్షన్ థ్రిల్లర్, హైలేరియస్ ఎంటర్‌టైనర్. హై ప్రొడక్షన్ వాల్యూస్, అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో భారీ స్థాయిలో రూపొందుతోంది. ప్రముఖ నటీనటులు ఉండటం సినిమాకు గ్రేట్ వాల్యుని యాడ్ చేస్తోంది. ఈ మూవీ ట్యాగ్‌లైన్ – వెన్ ద క్రేజీ బికమ్స్ క్రేజియర్. శక్తికాంత్ కార్తీక్ ఈ చిత్రానికి మ్యూజిక్ అందిస్తున్నారు. వివిధ భాషల్లో షూట్ చేస్తున్న ఈ చిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. వచ్చే ఏడాది సినిమాను విడుదల చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.



## కియారాతో మరో స్టార్ హీరో రొమాన్స్

బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వాణీ కోలీవుడ్ హీరోతోనూ రొమాన్స్ కి రెడీ అవుతోందా? అంటే అవుననే తెలుస్తోంది. బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వాణీ కోలీవుడ్ హీరోతోనూ రొమాన్స్ కి రెడీ అవుతోందా? అంటే అవుననే తెలుస్తోంది. ప్రస్తుతం కియారా ఎంత బిజీగా ఉందో చెప్పాల్సిన పనిలేదు. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ సరసన గేమ్ ఛేంజర్ లో నటిస్తోంది. అమ్మడికిది తొలి పాన్ ఇండియా చిత్రం. ఇది హిట్ అయితే కియారా రేంజ్ అంతకంతకు రెట్టింపు అవుతుంది. ప్రాజెక్ట్ పై అంతే కాన్ఫిడెంట్ తో ఉంది. అలాగే బాలీవుడ్ లో యంగ్ టైగర్ ఎన్టీఆర్ తోనూ జత కడుతుంది. హృతిక్ రోషన్..ఎన్టీఆర్ నటిస్తోన్న వార్ -2లో నటిస్తోంది.

ఇలా ఒకేసారి రెండు క్రేజీ ప్రాజెక్ట్ ల్లో ఛాన్సులం దుకుంది. ఇంతవరకూ ఈ రెండు సినిమాలపైనే దృష్టి పెట్టి పనిచేసింది. బాలీవుడ్ నుంచి కొత్త అవకావాలు వచ్చినా కంగారు పడి సైన్ చేయడం లేదు. ఏ సినిమా కమిట్ అయినా అది పాన్ ఇండియా ప్రాజెక్ట్ అవుతుందా? లేదా? అన్ని ఆలోచించుకునే సైన్ చేస్తున్నట్లు కనిపిస్తుంది. తాజాగా ధనుష్ హీరోగా నటిస్తోన్న మరో చిత్రానికి ఎస్ చెప్పినట్లు తెలుస్తోంది. అయితే ఇది కేవలం బాలీవుడ్ చిత్రమే. ధనుష్ కథానాయకుడిగా ఆనంద్ ఎల్ రాయ్ దర్శకత్వంలో ఓ సినిమా లాక్ అయిన సంగతి తెలిసిందే. ఇందులో హీరోయిన్ గా కియారాని ఎంపిక చేసినట్లు సమాచారం. కియారాకి సరైన టైమ్ లో మరో పెద్ద అవకాశం వరించిందనే చెప్పాలి.



### న్యూలైఫ్ ఫిజియోథెరపీ, రీహాబిలిటేషన్
## 4వ వార్షికోత్సవం

న్యూ లైఫ్ ఫిజియోథెరపీ, రీహాబిలిటేషన్ సెంటర్ 4వ వార్షికోత్సవం కార్యక్రమం హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. కూకట్ పల్లి హౌజింగ్ బోర్డ్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో హీరో శ్రీకాంత్, న్యూ లైఫ్ ఫిజియోథెరపీ, రీహాబిలిటేషన్ సెంటర్ మేనేజింగ్ డైరెక్టర్ రుషిక తెలుగు ఫిలిం ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ సెక్రటరీ టి ప్రసన్న కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యూ లైఫ్ ఫిజియోథెరపీ, రీహాబిలిటేషన్ సెంటర్ 4వ యానివర్సరీ కేక్ కట్ చేసి సెలబ్రేషన్స్ జరిపారు. హీరో శ్రీకాంత్ ఇక్కడ సేవలు పొందుతున్న వారిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో న్యూ లైఫ్ ఫిజియోథెరపీ, రీహాబిలిటేషన్ సెంటర్ మేనేజింగ్ డైరెక్టర్ వి .వి రుషిక గారు మాట్లాడుతూ – న్యూ లైఫ్ ఫిజియోథెరపీ, రీహాబిలిటేషన్ సెంటర్ 4వ యానివర్సరీ సందర్భంగా మా స్టాఫ్ అందరితో 5కే రన్ నిర్వహించాం. ఈ రోజు మా సెలబ్రేషన్స్‌లో పాల్గొనేందుకు హీరో శ్రీకాంత్ గారు రావడం సంతోషంగా ఉంది. రీహాబిలిటేషన్ అంటే సాధారణంగా అందరూ స్మోకింగ్, డ్రింకింగ్ కోసం అనుకుంటారు. కానీ మా సెంటర్ లో స్పైన్ ఇంజూరీ, లెగ్ ఇంజూరీ, పెరాలసిస్ వల్ల మంచానికే పరిమితమైన వారికి ఫిజియోథెరపీ, రీహాబిలిటేషన్ సేవలు అందిస్తున్నాం. నెలల పిల్లల్ని ఎలా చూసుకుంటారో అలా మేము మా దగ్గరకు వచ్చే పేషెంట్స్ ను చూసుకుంటాం. డైపర్ ఛేంజింగ్, ఫుడ్ ఫీడింగ్, వెట్ వైప్స్ తో బాడీ క్లీనింగ్ వంటివి చేస్తాం. ఒకప్పుడు మనం ఇంట్లో పెద్దవాళ్లకు పెరాలసిస్ వస్తే కుటుంబ సభ్యులే అన్ని సేవలు చేసేవారు. ఇప్పుడున్న బిజీ లైఫ్ లో అలా చేయడం ఫ్యామిలీ మెంబర్స్ కు సాధ్యం కావడం లేదు. అలాంటి వారికి మా సెంటర్ లో సేవలు అందిస్తున్నాం. ముందు పేషెంట్ కు కౌన్సిలింగ్ చేసి చేర్పించుకుని వీలైనంత త్వరగా వారిని కోలుకునేలా చేసి ఇంటికి పంపిస్తాం అన్నారు.



## క్రైమ్ రీల్ విజయం సాధించాలని కోరుకుంటున్నాను

అన్నే క్రియేషన్స్ బ్యానర్ పై సంజన అన్నే దర్శకత్వం వహిస్తున్న సినిమా క్రైమ్ రీల్. పలు సినిమాల్లో హీరోయిన్ గా నటించిన సంజన అన్నే ఈ సినిమాతో దర్శకురాలిగా మారడం విశేషం. ఈ చిత్ర ట్రైలర్ లాంచ్ ఈవెంట్ హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది, ఈ కార్యక్రమంలో ప్రముఖ నటుడు సముద్రఖని ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... క్రైమ్ రీల్ సినిమా మంచి విజయం సాధించాలి, సంజన అన్నే దర్శకురాలిగా ప్రతిభ చూపించాలని, కొత్త కాన్సెప్ట్ తో రానున్న ఈ క్రైమ్ రీల్ అందరిని అలరించాలని కోరుకుంటున్నాను, ట్రైలర్, సాంగ్స్ బాగున్నాయి, సినిమా కూడా అదే తరహాలో ఉంటుందని ఆశిస్తున్నాను అన్నారు. సిరి చౌదరి, పింక్ పాక్ సూర్య, జబర్దస్త్ అభి, భారత్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన ఈ సినిమా షూటింగ్ పూర్తి అయ్యింది, పోస్ట్ ప్రొడక్షన్స్ వర్క్స్ జరుపుకుంటున్న క్రైమ్ రీల్ చిత్రం జూన్ 14న విడుదలకు సిద్ధంగా ఉంది. బాబు కొల్లాబత్తుల సినిమాటోగ్రఫీ అందిస్తున్న ఈ సినిమాకు సాగర్ ఉదగండ్ల ఎడిటర్ గా వర్క్ చేస్తున్నారు.

**Printed and Published M. DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, HNO:6-2-4/1,Shivaram pally ,Rajendranager, Ranga Reddy Dist, Telangana State -500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally, NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.VANITHA REDDY. "RNI. Title- Code: TEL TEL 12232**. Cell: 89779 39135.